


అదొక పల్లెటూరు. పేరుకు గానే ఉంటుంది. ఆ ఊళ్ళో అన్ని పల్లెటూరయినా కాస్త పెద్ద రకాల వారికి సరిపడేలా ఓ రెండు

సినిమాహాళ్ళూ, ఓ పాతికదాకా రకరకాల షాపులూ (ఓ బ్రాందీ షాపు కూడా!) ఉన్నాయి. ఉన్నంతలో చూడ్డానికి బాగానే ఉంటుందా ఊరు.

ఆ ఊరి చుట్టూ చాలా పొలా లున్నాయి. పొలాల చుట్టూ కాలువలు ఉన్నాయి. కానీ, ఆ కాలువల్లో నీళ్ళు పారాలంటే వానలు రావలసిందే! అయితే ఆ సంవత్సరం వానదేవుడు కరుణించ లేదు. పొలాలున్న వాళ్ళంతా రోజూ ఆకాశం కేసి చూడ సాగారు. కొ న్నా ళ్ళు అలా విసుగెత్తేలా చూసి, ఆ పైన గుళ్ళో అభిషేకాలు చేయించారు.

అయినా లాభం లేకపోయింది. ఏ చేలోనూ నాట్లు పడలేదు. రోజులు గిర్రున తిరిగిపోతున్నాయి. సెప్టెంబర్ని కూడా రోజులు మింగే స్తున్నాయి. ఏం చెయ్యాలో తోచక విల విల్లాడి పోతున్నారా గ్రామస్థులు.

అంతలో వారి బాధలు చూడ్డా నికి సంవత్సరం క్రితం వారు ఎన్నుకొన్న నాయకు డొస్తున్నా డని తెలిసింది.

ఆ కబురు అందగానే ఆత్రంగా ఆ ఊరి ప్రజలు ఊరిబయటే ఆపారు. పూల దండల్తో ముంచె త్తారు. స్వాగత సత్కారాల్తో ఊళ్ళోకి తీసుకొచ్చారు. ఊరి మధ్యలో ఉన్న పబ్లిక్ క్లబ్‌లో పేకాడ్తున్న పెద్ద మనుషుల చేత పేకాట ఆపించి, ఖాళీ అయిన పెద్ద టేబుల్ మీద నాయకుడ్ని నిలబెట్టి మాట్లాడమన్నారు.

వేదిక మీద కెక్కిన నాయకుడి కళ్ళ నుండి అశ్రువులు ప్రజలకు కనపడేలా రాలాయి! ఆ అశ్రువు లకు ప్రజల హృదయాలు చలిం చాయి.

"మన ఊర్ని కరువు ప్రాంత ముగా పరిగణించేట్లు చేస్తా! సరాసరి పట్నం వెళ్ళి అక్కడ ఉన్న మన పెద్ద నాయకుడికి మీ బాధల్ని వివరించి, మీకు ధన సహాయం అందించే ఏర్పాట్లు చేయిస్తా! అంతే కాదు, మన పెద్ద నాయకుడ్ని ఇక్కడకు తీసుకొచ్చి ఆయనకు మీ బాధల్ని చూసే అవకాశాన్ని కల్పిస్తా! అయితే ఆయనకు మీ పొలాల్ని చూసే తీరిక మాత్రం ఉండదు. అందు వల్ల ఎండిపోయిన పొలాల ఫోటోల్ని మాత్రం ఒక చిన్న రూములో ఎగ్జిబిషన్‌లా అమ ర్చండి!" అంటూ ఆ ఊరి ప్రజలకు ఉచిత సలహానిచ్చి, ఓ గ్లాసుడు మంచి నీళ్ళు గుటుక్కున తాగేసి, కారెక్కేసి తన అద్దాల

భవంతికి దారితీసాడు చిన్న నాయకుడు.

(పాఠకులకో చిన్న గమనిక: ఇక్కడ పెద్ద నాయకుడు రంగం లోకి వచ్చాడు కాబట్టి మన సౌకర్యార్థం ఇప్పుడే కారెక్కేసిన నాయకుడ్ని ఇక నుండి 'చిన్న నాయకుడి'గా పిలుచుకొందాం!)

పది రోజులు గడిచాయి.

చిన్న నాయకుడి వద్దనుండి, "ఈ నెల ఇరవై ఒకటవ తేదీన పెద్ద నాయకుడు వస్తున్నాడనీ, అందుకు కావలసిన హంగామా అంతా చేసి ఆయనకు సన్మానాన్ని చేస్తే, కరువుల్లో ఎండిపోయిన ప్రతి ఎకరానికీ ఆయనచేత ఐదు వందల రూపాయలు శాంక్షన్ చేయించేటట్లు చూస్తానని" కబురొచ్చింది.

ఈ కబురు ఊరి పెద్దల్లో ఉత్సాహాన్ని పెల్లుబికించింది. వెంటనే పెద్దలంతా నాయకుడికి చేయబోయే ఘన సన్మానానికి గానూ, ఊరి రైతులంతా ప్రతి ఎకరానికీ వంద రూపాయల చొప్పున సన్మాన సంఘానికి సమర్పించుకోవాలని పెద్దలంతా తీర్మానించారు. అయినా అయిదొందలు వస్తాయనే ఆశతో చివరకు అందరూ ఒప్పుకొన్నారు.

అలా ఎంతో సంబరంగా సన్మాన సంఘ సభ్యులు ఆ ఊరి ప్రజలనుండి దాదాపు ఓ లక్ష రూపాయల దాకా వసూలు చేసారు. ఆ తర్వాత ఆ ఊరి స్కూలు ముందు పెద్ద నాయకుడు ఉపన్యాసం దంచడానికి వీలుగా 'పెద్ద' వేదికను కట్టించడం మొదలు పెట్టారు.

ఈ సందట్లో నాలుగు రోజులు వెనక్కు వెళ్ళాయి.

"పెద్ద నాయకుడు మీ వూళ్ళో ఓ గంటసేపు విశ్రాంతి తీసుకొంటాడట. అందుకు కావలసిన ఏర్పాట్లు కూడా చూడవలసిందంటూ" చిన్న నాయకుడి దగ్గర్నుండి ఆ వూరి పెద్దలకు ఇంకో కబురొచ్చింది.

కబురందుకొన్న పెద్దలు, పెద్ద నాయకుడ్ని నా ఇంట్లో ఉంచుకొంటానంటే.... నా ఇంట్లో ఉంచుకొంటానంటూ కొట్టుకోవడం మొదలుపెట్టారు. అలా కాస్సేపు కొట్టుకొన్నాకగాని, 'తాము కొట్టుకొనేది తమ స్వంత డబ్బు ఖర్చు పెట్టడానికని' వారికి తట్టలేదు.

వెంటనే ఓ నిర్ణయానికొచ్చారు. క్షణాల్లో.... పెద్ద నాయకుడి విడిదికి ఆ వూళ్ళోని పాడుపడిన విశ్రాంతి గృహం ఇంద్రభవనంలా తయారు

కాసాగింది. ముప్పైవేల రూపాయల్ని ఆ బాగుచేతలకి కేటాయించి, అందులో ఖర్చుపెట్టాల్సిందెంతో, పంచుకోవాల్సిందెంతో కూడా గుట్టుచప్పుడు కాకుండా నిర్ణయించేసుకొన్నారు.

పదహారవ తేదీ!

హఠాత్తుగా ఆ వూళ్ళో వానలు మొదలయ్యాయి. రెండు రోజులు మకాం వేసిన వాన మూడో రోజున మాయమైంది. అనుకోకుండా పడిన వాన ఆ వూరి పొలాల్ని కొద్దిగా తడి చేసింది. దాంతో బీటలు వారిన పొలాలు చూడటానికి బాగా తయారయ్యాయి.

పందొమ్మిదో తారీఖు!

ఉన్నట్లుండి ఆ రోజున ఆ వూరి పెద్దలకు 'చిన్న నాయకుడు ఏర్పాటు చేయించమని చెప్పిన ఎగ్జిబిషన్ సంగతి' గుర్తొచ్చింది. వెంటనే హడావిడిగా ఫోటోగ్రాఫర్ని తీసుకొని పొలాలమీదకు పరుగెత్తారు.

ఐతే వానల దండయాత్రలో పొలాలు కరువుతో బాధపడుతున్నట్లు కనిపించడంలేదు. ఐనా మాకు ఎండిపోయిన పొలాల ఫోటోలు కావలిసిందేనంటూ పట్టుబట్టారు వూరి పెద్దలు. ఫోటోగ్రాఫర్కు ఏం చెయ్యాలో తోచలేదు.

అదే సమయంలో నెత్తిమీద తట్టతో వయ్యారంగా నడుస్తూ, వెళ్ళుతున్న ఓ పల్లెపడుచు ఫోటోగ్రాఫర్ కళ్ళలో పడింది. అతనికి 'మెరుపు' లాటి ఆలోచన వచ్చింది. వెంటనే ఆ పడుచును సమీపించి ఆమెతో ఏదో మాట్లాడి ఆమె నెత్తిమీద ఉన్న తట్టను తీసుకొన్నాడు.

వెంటనే ఆ తట్టలో ఉన్న ఎండిన పుల్లల్ని చెల్లా చెదురుగా పొలంలో ఒక చోట పోసి, ఐదారు కోణాలనుండి ఫోటోలు తీసేసాడు.

పని ఐపోగానే ఆ పడుచుతో పుల్లల్ని తట్టలో పోసేసుకొమ్మని చెప్పి, ఆమె చేతిలో ఓ మూడు రూపాయలుంచాడు. ఫోటోగ్రాఫర్ తెలివికి, సమయస్ఫూర్తికీ ఆ వూరి పెద్దలు నివాళులర్పించేసి ఫోటోల్తో వేదికకు దగ్గరగా ఉన్న ఒక చిన్న గదిలో ఎగ్జిబిషన్ను ఏర్పాటు చేసారు.

ఇరవై ఒకటో తేదీ!

తెల్లారింది. వూరంతా పెళ్ళి కూతుర్లా ముస్తాబయింది. చిన్న నాయకుడొచ్చాడు. చుట్టు ప్రక్కల ఉన్న వూళ్ళకు ఓ పది లారీలు పంపి, జనాన్ని వేదిక దగ్గరకు 'తోలు' కొచ్చారు.

ఒంటిగంట కొస్తానన్న పెద్ద

నాయకుడు సాయంత్రం నాల్గుగంట లకు గానీ రాలేదు.

ముందుగా ఎండిపోయిన పొలాల ఫోటోలు చూసి కళ్ళనుండి కారుతున్న కన్నీటిని, విలువైన చేతిరుమాల్తో తుడుచుకొంటూ వేది కెక్కాడు పెద్ద నాయకుడు.

ప్రజలకు చేతుల్నిజోడిస్తూ మైక్‌ను సమీపించాడు పెద్ద నాయకుడు.

"సోదర సోదరీమణులారా! మీ వూరు కరువుతో మలమల మాడి పోతోందని మీ చిన్న నాయకుడి ద్వారా తెలుసుకొన్నాను. అంతటి వేదనను అనుభవిస్తూ కూడా మీరెంతో ఆదరంగా నాకు స్వాగత మిచ్చినందుకు నాకెంతో ఆనం దంగా వుంది."

చప్పట్లు....చప్పట్లు...చప్పట్లు.

"....మొన్ననే మీ వూరిని వానదేవుడు దర్శించినట్లు తెలిసింది. నాలుగు రోజుల క్రితం మీ వూళ్ళో వానలుపడ్డ కారణంగా నా ప్రభుత్వ పరిథుల్లో మీకేవిధంగానూ సహాయ పడలేకపోతున్నందుకు నాకెంతో బాధగా వుంది. వానలు కురుస్తున్న ప్రాంతాన్ని-కరువు ప్రాంతంగా పరిగణించడాన్ని 'రూల్స్' ఒప్పు కోవు. నన్ను అపార్థం చేసుకో కుండా అర్థం చేసుకొంటారని ఆశి స్తాను. మళ్ళీ ఇంకోసారి మీ కష్టాలు గట్టెక్కేలా చేయమని

---


# విజయ

# చందా వివరాలు

| | |
|---|---|
| సంవత్సర చందా | 42 రూ॥ |
| అర్ధసంవత్సర చందా | 21 రూ॥ |
| విడి ప్రతి | 3-50 రూ॥ |

ఆ వాన దేవుణ్ని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను."

మళ్ళీ ఇంకోసారి చేతులు జోడించి, వేదిక దిగి, కారెక్క బోయాడు పెద్ద నాయకుడు.

మామూలుగా కొట్టినట్లు ప్రజ లంతా చప్పట్లు కొట్టబోయారు. కానీ పెద్ద నాయకుడి మాటలు, మళ్ళీ మళ్ళీ వారి చెవుల్లో మార్మో గడంతో వాళ్ళ చేతులు చప్పట్ల కోసం దగ్గరకు రాలేదు.

అందరూ అనుకున్నట్లు 'ఓహో! రూల్స్ ఒప్పుకోవు గామోసు! అందుకే మాకు డబ్బి వ్వడం లేదు' అనుకొంటూ ఆ ఊరి ప్రజలు ఇంటికి వెళ్ళలేదు.

పెద్ద నాయకుడు, చిన్న నాయ కుడూ, వూరి పెద్దలూ కలిపి ఆ వూరి ప్రజల్తో నాలుగు స్థంభాల ఆట ఆడి, ప్రజల్ని చిత్తు చేద్దామను కొన్నా, వారి ఆటల్ని సాగనివ్వ లేదు ప్రజలు.

కొందరు పెద్ద నాయకుడ్ని కారెక్కనివ్వకుండా చేశారు.

ఇంకొందరు చిన్న నాయకుడ్ని పట్టుకొన్నారు!

మిగిలిన వాళ్ళు ఊరి పెద్దల్ని చుట్టుముట్టారు!

ఆలస్యం చెయ్యకుండా పెద్ద, చిన్న నాయకులనూ, ఊరి పెద్దల్ని వేదిక మీదకు మళ్ళీ ఎక్కించారు.

తాము ఇచ్చిన 'చందా' డబ్బు లక్ష రూపాయలకు లెక్క జెప్ప మన్నారు!

తెల్లముఖాలు వేసారు నాయ కులు!

కొద్దిగా తేరుకొని ప్రజలకు నచ్చజెబ్దామని ప్రయత్నించారు.

కానీ లాభం లేకపోయింది!

తప్పించుకొని పారిపోదామని పన్నాగం వేయబోయారు!

కానీ ప్రజలు వారిని వదల్లేదు.

ప్రజాస్వామ్యంలో 'ప్రజ' మాటకు తిరుగు లేదని నిరూపిం చారు ఆ ఊరి ప్రజలు.

ఇక ముందు జాగ్రత్తగా ఉంటామనీ- 'చందా'ల పేరుతో ప్రజల సొమ్మును స్వాహా చెయ్య మనీ నాయకుడినుండిమాట తీసికొని వారిచ్చిన చందా డబ్బంతా వసూలు చేసుకొని మరీ నాయకుల్ని రోడ్డు మీది కొదిలారు ఆ ఊరి ప్రజలు.

ఆ ఊరి ప్రజలు చేసినట్లు ప్రతి ఊరి ప్రజలూ చెయ్యగల్గిననాడు- ప్రజాస్వామిక దేశంలో ప్రజల రక్తాన్ని పీల్చుకునే నాయకులు మాయమయిపోతారు. అటువంటి రోజున ఆనాడు పురాణాల్లో వర్ణిం చిన రామరాజ్యం మనకూ-డా వచ్చి తీరుతుంది. ✱